

నర్సాపూర్: బీవీఆర్ఐటీ కళాశాల నుంచి ఈవీఎం, ఎన్నికల సామగ్రిని పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్తున్న అధికారులు



నర్సాపూర్ : ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ షేక్‌లాల్ మధార్, ఎస్సై శివకుమార్




నర్సాపూర్: ఎన్నికల సామగ్రి, అధికారులను తరలించడానికి సిద్ధంగా ఉన్న బస్సులు

# నర్సాపూర్‌లో 305 పోలింగ్ కేంద్రాలు

- నియోజకవర్గం ఓటర్లు 2,23,593 మంది
- ఎన్నికల బరిలో 11 మంది అభ్యర్థులు
- ఎన్నికల సిబ్బంది 1,220 మంది
- పోలీస్ బందోబస్తుకు 1500 మంది
- పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, వెబ్ కాస్టింగ్



ఎన్నికల సామగ్రి పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్ రమేశ్

నర్సాపూర్/వెల్దుర్తి/చిలిపిచెడ్/శివ్వంపేట, నవంబర్ 29: తెలంగాణ సార్వత్రిక ఎన్నికలు 2023లో భాగంగా నర్సాపూర్ నియోజకవర్గంలో పోలింగ్ అధికారులు సర్వం సిద్ధం చేశారు. నర్సాపూర్ పట్టణ సమీపంలోని బీవీఆర్ఐటీ కళాశాలలో కలెక్టర్ రాజర్షి షా, అడిషనల్ కలెక్టర్ రమేశ్ ఆధ్వర్యంలో ఈవీఎంలను, ఎన్నికల సామగ్రిని పోలింగ్ సిబ్బందికి బుధవారం పంపిణీ చేశారు. పంపిణీ చేసిన సామగ్రితో పోలింగ్ సిబ్బంది బస్సుల్లో పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలోని 8 మండలాల్లో 305 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ఈ ఎన్నికల్లో 2,23,593 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ నిర్వహణను చేపట్టడానికి 1,220 మంది ఎన్నికల సిబ్బందిని ఎన్నికల కమిషన్ నియమించడం జరిగింది. సుమారు 1,500 మంది పోలీస్ సిబ్బందితో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. 30 రూట్లల్లో 60 బస్సులను ఏర్పాటు చేసి ఎన్నికల సామగ్రిని, సిబ్బందిని తరలించారు. ఈ ఎన్నికల విధుల్లో 30 మంది సెక్టర్ అధికారులు పాల్గొననున్నారు.

☛ నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్ నుంచి బస్సుల్లో బుధవారం సాయంత్రం వెల్దుర్తి, మాసాయిపేట పోలింగ్ కేంద్రాలకు పోలింగ్ సిబ్బంది ఈవీఎంలు, ఇతర ఎన్నికల సామగ్రితో చేరుకున్నారు. వెల్దుర్తి, మాసాయిపేట మండలాల పరిధిలో మొత్తం 45 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఒక్కో పోలింగ్ కేంద్రానికి నలుగురు సిబ్బందితో పాటు ఇతర అధికారులు, పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. వెల్దుర్తి మండలంలో 21 గ్రామపంచాయతీలకుగాను మొత్తం 33 పోలింగ్ కేంద్రాలు ఉండగా, ఓటర్లల్లో పురుషులు 11,635 మంది, మహిళలు 12,303, ఇతరులు 3 కలిపి మొత్తం 23,941 మంది ఉన్నారు. మాసాయిపేట మండలంలో మొత్తం 9 గ్రామపంచాయతీల పరిధిలో 12 పోలింగ్ కేంద్రాలు ఉండగా ఓటర్లల్లో పురుషులు 4,133, మహిళలు 4,403లు కలిపి మొత్తం 8,536 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో పంచాయతీ కార్యదర్శులు అన్ని ఏర్పాట్లు చేశారు.

☛ నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా శివ్వంపేట మండలంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల రిటర్నింగ్ అధికారి తహసీల్దార్ శ్రీనివాస్‌చారి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మండలంలో మొత్తం 35,752 ఓటర్లు ఉన్నారని, అందుకు శివ్వంపేట మండలంలో 37, మనోహరాబాద్ మండలంలో 3 గ్రామపంచాయతీలు కలుపుకొని మొత్తం 55 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలానికి సంబందించిన ఈవీఎంలు, వీవీ ప్యాట్లను అన్ని పోలింగ్ బూత్‌లకు సరఫరా చేశామని, మండలంలో ఎన్నికలను ఏడుగురు పరిశీలకులు పర్యవేక్షించనున్నారని, పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల వ్యాప్తంగా అన్ని పోలింగ్ స్టేషన్లకు దాదాపు 120 మంది పోలీసులతో భద్రత కల్పిస్తున్నట్లు ఎస్సై రవికాంత్‌రావు తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్సై తెలిపారు.

☛ అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా చిలిపిచెడ్ మండలం, ఆయా గ్రామాలకు ఎన్నికలకు అవసరమైన సామగ్రితో బుధవారం పోలింగ్ కేంద్రంకు సిబ్బంది చేరుకున్నారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనునట్లు మండల ఎన్నికల అధికారి ముసాధిక్ తెలిపారు. ప్రజలు అందరూ తమ ఓటు హక్కులను ప్రశాంతగా వినియోగించుకోవాలని సూచించారు.



శివ్వంపేట పోలింగ్ కేంద్రానికి చేరుకుంటున్న ఎన్నికల సిబ్బంది



చిలిపిచెడ్ పాఠశాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది



వెల్దుర్తి పోలింగ్ కేంద్రానికి చేరుకున్న సిబ్బంది

## ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి శిలాన్యాస ఆహ్వానపత్రిక అందజేత


శివ్వంపేట, నవంబర్ 29: డిసెంబర్ 7న విశ్వయోగి విశ్వంజీ మహారాజ్ నిర్వహించబోయే శిలాన్యాస కార్యక్రమానికి హాజరుకావాలని బుధవారం ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డికి గురుపీఠం ఎండీ, వేద పండితులు శాస్త్రుల వెంకటేశ్వరశర్మ ఆహ్వాన పత్రిక అందజేశారు. శివ్వంపేట మండలంలోని గూడూరు గ్రామంలో గురుపీఠం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది జిన్నారం పెద్దగౌని శివకుమార్ గౌడ్ దంపతుల ఆధ్వర్యంలో నిర్మించనున్నారు.



ఎంపీ కొత్తప్రభాకర్‌రెడ్డికి శిలాన్యాస ఆహ్వాన పత్రిక అందజేస్తున్న శాస్త్రుల వెంకటేశ్వరశర్మ

## ఎంపీ ఎన్నికల నాటికి టోప్యాతండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు

చిలిపిచెడ్, నవంబర్ 29: జిల్లా ఎన్నికల అధికారి దృషికి తీసుకపోయి వచ్చే ఎంపీ ఎన్నికల సమయం నాటికి టోప్యా తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ ముసాదీక్ తండా ప్రజలకు హామీ ఇచ్చారు. చిలిపిచెడ్ మండలం టోప్యా తండాలో 85 పోలింగ్ కేంద్రంలో గతంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారు. ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికలకు తండాలో కాకుండా గౌతాపూర్‌లో పోలింగ్ కేంద్రం ఎందుకు ఏర్పాటు చేశారని తండా ప్రజలు అగ్రహాం వ్యక్తం చేసి ఎన్నికలు బహిష్కిరిస్తామని అందోళన చేశారు. దీంతో బుధవారం ఈ విషయం తెలుసుకున్న మండల ఎన్నికల అధికారి, తహసీల్దార్ ముసాధిక్, ఎంపీడీవో శశిప్రభ, ఎన్నికల అధికారులు తండా పంచాయతీకి వెళ్లి వచ్చే ఎంపీ ఎన్నికల నాటికి తండాలో పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని తండా ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం మండల ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. జిల్లా ఎన్నికల అదేశాల మేరకు మండలంలో పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలోని ఓట్లుకు మీ పరిధిలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలోని మీ ఓటు వేయాలని తెలిపారు. టోప్యా తండాలోని ప్రజలందరూ గురువారం (నేడు) గౌతాపూర్ గ్రామంలో హైస్కూల్‌లో మీకు ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తండా ప్రజలతో మండల ఎన్నికల అధికారి ఒప్పంద పత్రం తీసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అన్నిబాయి, గ్రామ కార్యదర్శి హన్మంత్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



చిలిపిచెడ్ : ఓటు హక్కు వినియోగించుకోవాలని తండా ప్రజలతో ఒప్పంద పత్రం తీసుకుంటున్న మండల ఎన్నికల అధికారి ముసాధిక్

## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

శివ్వంపేట, నవంబర్ 29: కొంతాన్‌పల్లిలో ఇటీవల మరణించిన ఆకుల బాపు, టేకులపల్లి అంజమ్మ కుటుంబాలను నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి బుధవారం పీఎసీఎస్ చైర్మన్ వెంకటరాంరెడ్డి, ఎంపీటీసీ ఆకుల ఇందిరాశ్రీనివాస్‌లతో కలిసి బాధిత కుటుంబాలను వేర్వేరుగా పరామర్శించారు. కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు మొలుగు నాగేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కళ రమేశ్, గ్రామకమిటీ అధ్యక్షుడు ఉప్పరి సంతోశ్‌కుమార్, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు భూమా లింగం, ఆత్మకమిటీ డైరెక్టర్ సత్యం తదితరులు పాల్గొన్నారు.



కొంతాన్‌పల్లిలో బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## అకాల వర్షం.. తడిసిన ధాన్యం

చిలిపిచెడ్, నవంబర్ 29: చిలిపిచెడ్ మండలంలో మంగళవారం రాత్రి ఫైజాబాద్, బండపోతుగల్, అజ్జమర్రి, చండూర్ తదితర గ్రామాల్లో అకాల వర్షం కురిసింది. దీంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. చండూర్‌లో వర్షం వరదకు ధాన్యం కొట్టుకుపోయింది.



చిలిపిచెడ్ : చండూర్ కొనుగోలు కేంద్రంలో వర్షానికి తడిసిన ధాన్యం